క్లుప్తంగా

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



కల్వకుర్తి రూరల్: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం పాఠశాలలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని వివరించారు. క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి శ్రీనివాస్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ కిషన్, సభ్యులు గణేష్, రవి గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు ప్రసూన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి తరలింపునకు అనుమతి ఇవ్వొద్దు

తాడూరు: మండల కేంద్రంలోని సర్వే నంబరు 601లోని కొమ్ముగుట్ట నుంచి మట్టి తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్టర్లకు అనుమతులు ఇస్తే అడ్డుకుంటామని వివరించారు. మల్లయ్య, మల్లేష్, రామకృష్ణ, పర్వతాలు, సాంబశివుడు తదితరులు ఉన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కల్వకుర్తి రూరల్: మండలంలోని లింగసానిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు కరాటేలో ప్రతిభ కనబరిచి బహుమతులను సాధించారు. ఆర్కే క్రీడా కరాటే అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలను పాలమూరులో నిర్వహించారు. లింగసానిపల్లి పాఠశాలకు చెందిన హరిప్రియ వెండి పతకం సాధించగా, దివ్యశ్రీ, సంగీత, మనిషా, శ్రావ్య, అశ్వనీలు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాలను సాధించారు. మంగళవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ ప్రసాద్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, ప్రీతి, అంజనమ్మ తదితరులు వారిని అభినందించారు.

వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం



బిజినేపల్లి: వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం చేకూరుతుందని యువకుడు వినయ్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేసేందుకు యువకుడు వినయ్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రధాన కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత జర్నలిస్టుల ఫోరం నాయకులు కరిగళ్ల సుదర్శన్, ఎమ్మార్పీస్ జిల్లా నాయకుడు దశరథం, నాయకులు బంగారయ్య, మహేష్, నరసింహ్మా, లక్ష్మణ్, విజయ్‌కాంత్, శివ, రాంచందర్, రాములు, రాజేష్, తదితరులు మద్దతు తెలిపారు.

ఎంపీడీఓగా బ్రహ్మాచారి

వంగూరు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బ్రహ్మాచారి నియమితులయ్యారు. తాడూరు ఎంపీఓగా పనిచేస్తున్న బ్రహ్మాచారిని వంగూరు ఎంపీడీఓగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న విజయభాస్కర్‌ను జిల్లా పరిషత్‌కు బదిలీ అయ్యారు.

కోర్టు ఏజీపీగా ఫిరంగి గోవిందు



కొల్లాపూర్: కోడేరు మండలం జనుంపల్లి గ్రామానికి చెందిన ఫిరంగి గోవిందు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా నియమితులయ్యారు. మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. మూడు సంవత్సరాల కాలం పాటు పదవిలో కొనసాగనున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి, న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

వైభవంగా రథసప్తమి

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం రథసప్తమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు.

■ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలోగల సీతారామచంద్రస్వామి దేవాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యభగవాన్‌కి పంచామృత అభిషేకాలు, సూర్యహోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్, అర్థం రవీందర్, మల్లేష్, గొల్లరాములు, శారద, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

■ తాడూరు మండలంలోని బలాన్‌పల్లిలో సూర్యనారాయణ స్వామి వార్షికోత్సవాలు, రథసప్తమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఆలయ ఆవరణలో చాయదేవి, ఉషాదేవి సమేతా సూర్యనారాయణ స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. దంపతులు హోమంలో పాల్గొన్నారు. కల్యాణాన్ని తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

■ కల్వకుర్తి పట్టణంలోని వేంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని ఎల్లికట్టలో లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. మార్చాలలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో రథోత్సవం వైభవంగా కొనసాగింది.

■ ఉప్పునుంతల మండలంలోని వెల్టూరులో రథసప్తమి పండుగను పురస్కరించుకొని అలివేలు మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు స్వామి వారికి పల్లకీ సేవ, ఇతర సేవలు ప్రత్యేక పూజలు చేశారు. రెండో రోజు బుధవారం రథోత్సవం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

■ లింగాల మండల కేంద్రంలోని కోదండరామాలయంలో రథ సప్తమి వేడుకలు పురస్కరించుకొని స్వామివారికి అర్చనలు, అభిషేకాలు చేశారు. వికాస తరంగిణి మహిళలు వేదపారాయణం పఠించారు. అర్చకుడు రామాచారి, భక్తులు పాల్గొన్నారు.

■ వంగూరు మండలంలోని గాజరలో వేంకటేశ్వర స్వామి కల్యాణం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల వెంట రథాన్ని లాగారు. ఈ సందర్భంగా గోవిందనామస్మరణ మార్మోగింది.



నాగర్‌కర్నూల్ రామాలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



తాడూరు మండలంలోని బలాన్‌పల్లిలో



లింగాల రామాలయంలో..



ఉప్పునుంతల మండలం వెల్టూరులో..

కుల గణనలో రాజకీయ కుట్ర

కల్వకుర్తి రూరల్: కుల గణనలో రాజకీయ కుట్ర దాగి ఉందని భారతీయ జనతా పార్టీ బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవి గౌడ్ ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల జనాభాపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కుల గణన సర్వే పారదర్శకంగా చేయలేదని మొక్కుబడిగా చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. బీసీలలో ఉన్న మేధావులు, యువకులు, ఉద్యోగులు, విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలలోని అన్ని వర్గాలను ఏకం చేసి ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముస్లిం మైనార్టీలను ఇతర మతస్తులను బీసీలుగా గుర్తిస్తే నిజమైన బీసీలకు అన్యాయం చేకూరుతుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, మండల శాఖ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మహేష్, లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రవి గౌడ్

నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి



కల్వకుర్తి టౌన్: పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో నిర్మిస్తున్న ఏబీసీ (ఎనియల్ బర్త్ కేర్ సెంటర్) నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ కోరారు. మంగళవారం పనులను పరిశీలించిన ఆయన వీధి కుక్కల బెడదను నివారించడానికి ఏబీసీ నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. కమిషనర్ వెంట ఏఈ షబ్బీర్, కాంట్రాక్టర్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



కల్వకుర్తి టౌన్: జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోడ్డు భద్రతా–డ్రైవర్ పాత్ర అంశంపై డిపో ఆధ్వర్యంలో పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీఐ శ్వేత, డిపో సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అంబట్‌పల్లి విద్యార్థినులు



లింగాల: మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు మహేశ్వరీ, భార్గవి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీలలో 8వ తరగతి చదువుతున్న మహేశ్వరీ ప్రతిభ కనబర్చి బంగారు పతకాన్ని కైవసం చేసుకోగా 6వ తరగతి విద్యార్థిని భార్గవి రాణించి వెండి పతకాన్ని సాధించింది. విద్యార్థినులను పాఠశాల ఆవరణలో మంగళవారం హెచ్ఎం జ్యోతిరాణి, పీఈటీ నరేందర్, కరాటే గ్రాండ్ మాస్టర్లు సందీప్, ముఖేష్ అభినందించారు. త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఇద్దరు విద్యార్థినిలు పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బిజినేపల్లి: మండలంలోని పాలెం గ్రామ సమీపంలో ద్విచక్ర వాహన దారుడికి గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ నుంచి పాలెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు మార్గమధ్యలో ఉన్న కల్వర్టుని ఢీకొన్నాడు. వాహనం అదుపుతప్పడంతో కిందపడి గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని 108 వాహనం ద్వారా చికిత్స కోసం తరలించారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం



అమ్రాబాద్: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం రాత్రి ఎమ్మెల్యే అమ్రాబాద్ మండల కేంద్రంలో రోడ్డు పనులు చేపట్టాల్సిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రలో రూ. 3.50 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతునట్లు పేర్కొన్నారు. దీంతో రూపురేఖలు పూర్తి మారుతాయన్నారు. ఎల్మపల్లి స్టేజీ నుంచి కింది బస్టాఫ్ వరకు రోడ్డు విస్తరణతోపాటు డివైడర్‌ను ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తునట్లు తెలిపారు. పీఆర్ డీఈ రుక్మాంగద, కార్యదర్శి మల్లేష్, మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అబాకస్ పోటీల్లో నల్లమల విద్యార్థిని ప్రతిభ



అచ్చంపేట రూరల్: అబాకస్ పోటీ పరీక్షలో నల్లమల ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి అందుకుంది. పట్టణంలోని న్యూ లిటిల్ హార్ట్స్ స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ప్రజ్ఞశ్రీ జనవరి 19న మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన అబాకస్ పోటీలో ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి అందుకోగా…జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రదర్శనతో రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. రాష్ట్ర స్థాయిలోనూ తృతీయ తృతీయ స్థానంలో నిలిచి మంగళవారం బహుమతి అందుకుంది. స్కూల్ యాజమాన్యం, హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిని సన్మానించి అభినందించారు.

శివ స్వాములకు సన్మానం

మన్ననూర్: ఉమ్మడి పాలమూరు జిల్లా షాద్‌నగర్ పట్టణం సమీప గ్రామాల నుంచి 400 మంది శివ మాలధారులు పాదయాత్రగా శ్రీశైలం పుణ్య క్షేత్రానికి వెళ్తున్నారు. మార్గ మధ్యలో మన్ననూర్ గ్రామంలోని ఉమామహేశ్వర కాలనీ పాఠశాల వద్ద వారిని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు వెంకటరమణ, సత్యనారాయణ శాలువాలతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. భూపాలచారి స్వామి, ఆర్యవైశ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

పశువైద్య శిబిరం ఏర్పాటు

తాడూరు/తిమ్మాజిపేట: తాడూరు మండలంలోని ఇంద్రకల్, తిమ్మాజిపేట మండల ఇప్పలపల్లిలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. పశువైద్యాధికారులు ప్రవీణ్‌కుమార్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, జేవీఓలు రమేష్, తిరుపతయ్య, ఎల్ఎస్ఏ జానయ్య, గోపాల మిత్రులు ఆనంద్, జగత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దేశమోని పరశురాములు ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ మధ్యతరగతి ఉద్యోగులకు రూ.12 లక్షలు మినహాయింపు, కిసాన్ క్రెడిట్ కార్డ్ లిమిట్ రూ.5 లక్షలకు పెంచడం శుభపరిణామన్నారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అచ్చంపేటలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

అచ్చంపేటలో..

అచ్చంపేట రూరల్: పేద మధ్యతరగతి ప్రజలకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడంతో మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగ్యానాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మండికారి బాలాజీ, జానకి, రేణయ్య, గండు శ్రీనివాస్‌గౌడ్, రవీందర్, తేజస్విని, రామచంద్రయ్య, శివచంద్రగౌడ్, అభినయ్, అమర్ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల: మండల కేంద్రంలోని ఏకలవ్య చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ చిత్రపటాలకు బీజేపీ మండల నాయకులు పాలాభిషేకం చేశారు. నవీన్, విష్ణు, మహేష్, లింగస్వామి పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వార్షికోత్సవం



వెల్దండ: మండలంలోని అంతిరెడ్డిపల్లిలో మంగళవారం బొడ్రాయి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీనాభిశిల(శ్రీతలాంబదేవి) బొడ్రాయికి వేదమంత్రోచ్చరణల మధ్య మహిళలు నీటితో అభిషేకం చేశారు. అదే విధంగా మన్యురుద్ర హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. పోచమ్మకు బోనాలతో ఊరేగింపు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు ఉన్నారు.

శాస్త్రవేత్తలుగా ఎదగాలి



కందనూలు: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని నాగర్‌కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిలా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు ఆయన హాజరై మాట్లాడారు. మారుతున్న సమాజం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభిరుచి పెంపొందించుకోవాలన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి అభినందించారు. నాగరాజు, ఉపాధ్యాయులు జి. అంజయ్య, తిరుపతిరెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

కొల్లాపూర్: జర్నలిస్టులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జర్నలిస్టులు కొల్లాపూర్ సీఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు బొగ్గులపల్లి రాంరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్‌గౌడ్ తదితరులు మాట్లాడారు. సోమవారం రాత్రి అలివి వలలతో వేటాడిన చేపపిల్లలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారనే సమాచారంతో వివరాలు సేకరించేందుకు మల్లేశ్వరం గ్రామ సమీపంలోని కృష్ణానది తీరానికి ఇద్దరు రిపోర్టర్లు కారులో వెళ్లారు. వివరాలు సేకరిస్తుండగా చేపల వ్యాపారులు, వారి అనుచరులు రిపోర్టర్లపై దాడికి పాల్పడి కారు అద్దాలను ధ్వంసం చేశారు. వారిపై హత్యాయత్నం చేశారని వివరించారు. దాడి చేసిన వారిలో తెలుగు శేఖర్‌తో పాటు ఆయన అనుచరులు ఉన్నారని తెలిపారు. పెంట్లవెల్లి ఎస్ఐ రామన్‌గౌడ్‌కు సమాచారం ఇచ్చినా స్పందించలేదని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బొల్లం వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు సురేష్, వినోద్, కేశవ్, రాజశేఖర్, రమణ, వెంకటేష్, సతీష్, వీరాచారి, మద్దిలేటి ఉన్నారు.

డిజిటల్ సర్వే

కొల్లాపూర్: మండలంలోని చింతలపల్లిలో మంగళవారం పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు డిజిటల్ సర్వే చేపట్టారు. ఏఈ చిన్న హుస్సేన్‌యాదవ్, ఏఈఓ శిరీషలు పంటల సాగును పరిశీలించారు. వ్యవసాయ సాగుకు యోగ్యం కాని భూములు, పంటలు సాగుచేస్తున్న భూములను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదుచేస్తున్నట్లు వారు వివరించారు. రైతులు సహకరించాలని కోరారు.

వల్లభాపూర్‌లో..

లింగాల: మండలంలోని ఆయా గ్రామాల్లో సాగు చేసిన యాసంగి పంటలపై మండల వ్యవసాయ శాఖ వారు డిజిటల్ క్రాప్ట్ సర్వే పనులు చేపట్టారు. మండలంలోని వల్లభాపూర్ శివారులో మండల వ్యవసాయాధికారి అనిల్, ఏఈఓలు పంటల డిజిటల్ క్రాప్ట్ సర్వేను నిర్వహించారు.

ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలి

వెల్దండ: రైతులు సాగుచేసిన పంటలను ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొట్ర, పెద్దాపూర్, కుప్పగండ్ల, తదితర గ్రామాల్లో వ్యవసాయ అధికారులు పంటల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శోభారాణి మాట్లాడుతూ ఆన్‌లైన్ నమోదుతో పంటలకు ఫసల్‌బీమా వర్తిసుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ గణేష్, సురేష్‌గౌడు, తదితరులు ఉన్నారు.

భజన పోటీలు

పెద్దకొత్తపల్లి: మండలంలోని పాలెం వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉమ్మడి పాలమూరు స్థాయి భజన పోటీలు నిర్వహించారు. పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన శివాంజనేయ భజన బృదం మూడో స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో లింగారెడ్డి, ఎస్ చిన్న నారాయణ, మాడిచెట్ల చంద్రయ్య, ఎస్ మల్లయ్య, ఎస్ పెద్ద నారాయణ, ఎం వెకటస్వామి, మాడిచెట్ల రాములు, టి ఉదయ్ కుమార్, జి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



అచ్చంపేట రూరల్: మండలంలోని ఏజెన్సీ గ్రామమైన అక్కారంలో మంగళవారం ఆంజనేయస్వామి నూతన దేవాలయ పునఃప్రతిష్ఠాపన వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, గోపూజ, పబ్బతి ఆంజనేయ స్వామి ఉద్వాసన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



తిమ్మాజిపేట: మండలంలోని ఆవంచలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు సింగిల్ విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 66 మంది విద్యార్థులకు రూ.25వేలు విలువ చేసే స్టడీ మెటీరియల్ అందజేశారు. మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, హెచ్ఎం నరసింహరెడ్డి, మోహనాచారి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణ, వెంకటయ్య, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

నాగర్‌కర్నూల్ క్రైం: యువతి అదృశ్యమైన ఘటనలో మంగళవారం కేసు నమోదైంది. ఎస్ఐ ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన చందన ఈ నెల 3న నాగర్‌కర్నూల్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లింది. ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవడంతో తెలిసిన వారికి ఫోన్‌చేసి వాకబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో చందన తల్లి మణెమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పోచమ్మ ఆలయంలో చోరీ

పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపురం గ్రామ చెరువు సమీపంలో పోచమ్మ ఆలయంలో చోరీ అయిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. జములమ్మ, పోచమ్మ దేవతల మంగళసూత్రం, మెట్టెలు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సంఘట స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు.

గ్రానైట్ పట్టివేత, జరిమానా



కల్వకుర్తి టౌన్: ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్‌ను పోలీసులు పట్టుకున్న ఘటన చోటుచేకుంది. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వాహనం కన్పించడంతో తనిఖీ చేశారు. నల్గొండ జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు అక్రమంగా గ్రానైట్‌ను తరలిస్తునట్లు గుర్తించారు. వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మంగళవారం మైనింగ్ అధికారులు పరిశీలించి రాయల్టీ ఇన్‌స్పెక్టర్ నాగచైతన్య రూ.81వేల జరిమానాను విధించారు.

వ్యక్తికి జైలు శిక్ష

తెలకపల్లి: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష జడ్జి విధించినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. మండల కేంద్రంలోని లింగాల రోడ్డులో సోమవారం వాహనాల తనిఖీ చేస్తుండగా కార్వంగ గ్రామానికి చెందిన ఆరీఫ్ మద్యం తాగి వాహనం నడుపుతుండగా పట్టుబడ్డాడు. మంగళవారం కోర్టులో హాజరుపర్చగా రూ.2 వేలు జరిమానా, ఒక రోజు జైలు శిక్ష విధించింది.

అంతర్జాతీయ స్థాయిలో వాసవీ క్లబ్ సేవలు

కల్వకుర్తి: అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్‌ల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథన్ నగేష్ తెలిపారు. వాసవీ క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 20 దేశాలలో వాసవీ క్లబ్ ద్వారా సామాజిక సేవలు అందిస్తున్నామన్నారు. క్లబ్ నూతన అధ్యక్షునిగా రాఘవేందర్, కార్యదర్శిగా కోటేశ్వర్, కోశాధికారిగా రవి కార్యవర్గం, వనిత క్లబ్ అధ్యక్షులుగా ధనలక్ష్మి, కార్యదర్శిగా స్రవంతి, కోశాధికారిగా కల్పనతో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నగేష్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అడ్మినిస్ట్రేటివ్ జూలూరు రమేష్ బాబు, క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, గవర్నర్ రాధాకృష్ణ, వైస్ గవర్నర్ కల్మిచర్ల రమేష్, జిల్లా ఆర్గనైజింగ్ మహిళా కార్యదర్శి స్రవంతి, కోదండరాములు, చంద్రమౌళి, లింగం, గోపాల్, సత్యం, శ్రీనివాస్, శేఖర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు